19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 06 మే 2025 పేజీలు : 8

## వృద్ధులను వేధిస్తే చట్టపర చర్యలు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ ఆశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** వయోవృద్ధులను వేధిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా ఎస్పీ ఆశోక్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆశోక్ కుమార్ ను కలిసి ప్రతి సోమవారం కార్యాలయంలో ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.అనంతరం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం 2007,రూల్స్ 2011 లోని అంశాల గోడ స్టిక్కర్లను ఎస్పీ ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ ను సంరక్షణ చేయకుండా వేధింపులకు గురిచేసే వారిపై పోలీసు శాఖ పరంగా తగు చర్యలు తీసుకుంటామన్నారు. సీనియర్ సిటీజేన్స్ రక్షణకు మరింత ప్రాధాన్యత నిస్తామన్నారు.జిల్లాలో వయో వృద్ధుల సమస్యల

2లో

## తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంది?

◆నక్సల్స్ సానుభూతిపరులు హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటి?

◆పెద్దపల్లిలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 5 :** నక్సల్స్ పై నిషేధం విధించిన కాంగ్రెస్ పార్టీయే ఈరోజు నక్సల్స్ తో చర్చలు జరపాలని చెప్పడం ఆ పార్టీ రెండు కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే సామాజిక కోణంతో చూడాలనడం బాధాకరమన్నారు. తుపాకీ పట్టి చంపేటోళ్లతో చర్చలేందని ప్రశ్నించారు. దశాబ్దాలుగా నక్సల్స్ చేసిన హింసతో ఎంతో మంది చనిపోయారని, నెత్తురోడిన ఎన్నో దృశ్యాలను చూసిన ప్రొఫెసర్ హరగోపాల్, వరవరరావు సాధించిందేమిటో చెప్పాలన్నారు. నక్సల్స్ తుపాకీ వీడి లొంగిపోవాల్సిందేనని, జనజీవన స్రవంతిలో కలవాల్సిందేనని ఉద్ఘాటించారు. ఈ విషయంలో హరగోపాల్, వరవరరావుసహా పౌరహక్కుల సంఘం నేతలే నక్సల్స్ కు నచ్చజెప్పాలని సూచించారు.ఈరోజు మధ్యాహ్నం కాగజ్ నగర్ నుండి కరీంనగర్ వెళుతూ మార్గమధ్యలో రామగుండంలోని ఎన్టీపీసీ వద్ద కాసేపు ఆగారు. స్థానిక బీజేపీ నేతలను కలిశారు. అనంతరం అక్కడికి వచ్చిన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే...కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం రూ.12 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేసంది. ఒక్క నేషనల్ హైవేస్ అభివృద్ధి కోసమే 1 లక్షా 25 వేల 485 కోట్ల ఖర్చు చేసినం. ఇవిగాక రైల్వేల అభివృద్ధిక రూ.32 వేల కోట్లు ఖర్చు చేసినం. వడ్ల కొనుగోలు కోసమే లక్షన్నర్న కోట్ల రూపాయలదాకా ఖర్చు చేసినం. మేం ఇంత చేసినా కేంద్రం నయాపైసా ఇయ్యలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. కేంద్రం ఖర్చు చేసిన నిధులపై లెక్కా పత్రంతోసహా వివరిస్తాం. చర్చకు రావాలని కోరినా వాళ్లు రావడం లేదు.6 గ్యారంటీలపై కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైంది. వీటి గురించి ప్రస్తావిస్తుంటే ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేంద్రంపై దుష్ప్రచారం చేస్తోంది. కులగణన పేరుతో డ్రామాలాడుతోంది. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయనేలేదు. చేసిందల్లా సర్వే మాత్రమే. సర్వే అంటే తూతూ మంత్రంగా వెళ్లి డేటా తీసుకోవడం. రాష్ట్రంలో 50 శాతం ఇండ్లకు కూడా వెళ్లలేదు. జనాభా లెక్కలకు సర్వేకు పొంతనే లేదు. సమగ్ర కుటుంబ సర్వేకు, కుల సర్వేకు పొంతనేలేదు. కుల సర్వేతో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది. 52 శాతం జనాభా ఉంటే 46 శాతానికి కుదించింది. 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు కేటాయించి దారుణంగా మోసం చేసింది. దీనిని దృష్టిలో ఉంచుకుని మోదీ ప్రభుత్వం జనగణన మాదిరిగా ఇంటింటికీ వెళ్లి కులగణన చేస్తుంది. బీసీలకు జరిగిన

2లో

## బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు



◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూ న్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 10 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## భారతదేశ జాతీయత...దేశం ఐక్యత, భద్రత ముఖ్యం

◆భారతదేశం చర్యలు తీసుకోవాల్సిన ఆసన్నమైంది

◆మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** భారతదేశ జాతీయత...దేశం ఐక్యత, భద్రత ముఖ్యమని, భారతదేశం చర్యలు తీసుకోవాల్సిన ఆసన్నమైందని మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశం ముందున్న ప్రధాన సమస్య ఉగ్రవాదమని, పహెల్గం లో పర్యాటకుల పై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడినీ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా భారత ప్రజలు ఖండించడమే కాకుండ భారత దేశం చర్యలను సమర్థించేందుకు సంసిద్ధంగా ఉండడం హర్షించదగ్గ విషయమన్నారు.రాజకీయ పార్టీలు అన్ని కూడా భారత్ ప్రభుత్వం చేపట్టే ఏ చర్యలను చేపట్టిన అండగా నిలిచారని, పాకిస్తాన్ దేశాన్ని ఆర్థికంగా దెబ్బ తీయడం తో పాటు ఉగ్రవాదాన్ని అణిచివేయడం భారత ప్రధాన లక్ష్యం కావాలన్నారు. ఇందిరా గాంధీ పాకిస్థాన్ పై యుద్ధం ప్రకటించి, బంగ్లాదేశ్ స్వాతంత్ర్య దేశం గా ఏర్పాటు చేసేందుకు సహకరించి, పాకిస్తాన్ మెడలు వంచిందని, అప్పటి నుండి పాకిస్తాన్ భారత దేశం వైపు కన్నెత్తి చూడలేదు. పుల్వామా పహెల్గం, దొంగ దెబ్బ తీసేందుకు కుట్ర చేస్తోందన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను స్వాధీనం చేసుకునేందుకు ఇదే సరి అయిన సమయమని భారత ప్రజలు ఆకాంక్షిస్తు న్నారన్నారు. భారతదేశం చర్యలు తీసుకోవాల్సిన ఆసన్నమైందని, తీవ్ర వాదం కన్నా ఉగ్రవాదం అతి ప్రమాదకారమని,దేశానికి పొంచి ఉన్న ముప్పు ఉగ్రవాదమన్నారు. నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలుపాలనేది ఒక అంశమని, మావోయిస్టులతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్. రాజశేఖర్ రెడ్డి చర్చల ద్వారా శాంతి కోసం కృషి చేశారని, ఆపరేషన్ కగార్ నిలిపివేసి ఆదివాసీల హక్కుల పరిరక్షణ రాజ్యాంగ బద్దంగా జల

2లో

## తాగునీరు సమస్యలు తలెత్తకుండా చూడాలి

◆మిషన్ భగీరథ అధికారులతో సమీక్షలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (05) :** తాగునీరు సమస్యలు తలెత్తకుండా చుడాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని డబ్బ మిషన్ భగీరథ పంపుహస్‌ను ఎమ్మెల్యే సంబందిత శాఖ అదికారులతో కలిసి పరిశీలించారు.అనతరం అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతు నియోజకవర్గంలో మిషన్ భగీరథ పైపులైన్ పనులు,శుద్ధి కేంద్రాల నిర్వహణ, నీటి సరఫరా సమస్యలు, గ్రామాల్లో తాగునీటి అవసరాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం వేసవి దృష్ట్యా తాగునీటికి ఏలాంటి ఇబ్బందులు రానివద్దని అందుకు తగిన చర్యలు చేపట్టాలన గారు మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. ప్రజలకు మంచినీటి సమస్య తలెత్త కుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా లీకేజీ సమస్య ఉన్నచో వెంటనే సరి చేయాలన్నారు .100% పైప్ లైన్ జరగాలని, నియోజకవర్గంలో ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచి నీటిని అందించాలని అన్నారు.ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని

2లో

# అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 04 :** మెట్ పల్లి లోని ఎంపిడిఓ కార్యాలయంలో మెట్ పల్లి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్..పలు అంశాలపై అధికారుల తో ఎమ్మెల్యే డా.సంజయ్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మండలంలో చాలా గ్రామాలకు భగీరథ నీళ్లు అందడం లేవని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని, మండలం లోని ప్రజలకు భగీరథ నీళ్లు సరిగా రావడంలేదని తన దృష్టికి వచ్చిందని తెలిపారు.అధికారులు వెంటనే స్పందించి త్వరితగతిన ప్రతి ఒక్క గ్రామానికి నీళ్లు అందించాలని మిషన్ భగీరథ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శ కంగా జరగాలని, నిజమైన లబ్ధిదా రులకు ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు నిజాయి తీగా పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లిస్టులను గ్రామపంచాయతీలో ప్రచురించాలని సంబంధిత అధికారులను కోరారు. పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు అందించారు.గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పట్ల అలసత్వం వహిస్తున్నారని, మెజారిటీ గ్రామాల్లో శానిటైజేషన్ జరగడంలేదని, గ్రామాల్లో నిర్వ హించే శుభ్రత కార్యక్రమంలో పాల్గొనడానికి ఎమ్మెల్యే గారు సిద్ధంగా ఉన్నానని తెలిపారు.అధికారులు వారి ఉద్యోగానికి సరియైన న్యాయం చేయా లని, పల్లె ప్రకృతి వనాలను కాపాడాలని , చెట్లను వేసవికాలంలో సరైన నీరు అందించగా చంపేస్తున్నారని , ఇకనైనా పల్లె ప్రకృతి వనంలోని చెట్లకు నీరు అందించి వాటిని పెంపొందించాలని కార్యదర్శులకు సూచించారు.ఈ సమా వేశంలో ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ డి ఈ ఆనంద్, పంచాయతీ రాజ్ డి.ఈ రమణ రెడ్డి, మండల వివిధ శాఖలకు చెందిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐడి గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (05) :** ఫార్మర్ ఐడి గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు.సోమవారం మాట్లాడుతూ భారతదేశంలోని ప్రతి పౌరునికి ఆధార్ కార్డుతో గుర్తింపు ఇచ్చి 11 నంబర్లతో విశిష్ట సంఖ్య ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని,వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగుతోదని,భూమి ఉన్న ప్రతి రైతులకు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడి అనుసంధానం చేయబడుతుంది. కావున పీఎం కిసాన్ లబ్ధిదారులు తర్వాత వచ్చే విడత పొందాలంటే తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ తో లింకు చేయబడిన ఫోను తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మీసేవ వద్ద చేయించు గలరని వ్యవసాయ అదికారి తెలిపారు.

# వైజ్ఞానిక రంగంలో భారత్‌దే అగ్రస్థానం

**-ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్**




**చురకలు విలేకరి జగిత్యాల మే (05) :** ప్రాచీన కాలం నుండి శాస్త్ర, సాంకేతిక, వైద్య, విజ్ఞాన రంగంలో భారత్ దేశమే అగ్రగామిగా ఉండేదని ఆర్ఎస్ఎస్ కరీంనగర్ విభాగ్ సంఘ చాలక్ డాక్టర్ భీమనాత్ని శంకర్ అన్నారు. జగిత్యాల వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడు తూ భారత దేశంలో మేధోసంపదకు కొదవ లేదని అయితే మేదో సంపత్తిని వెలికి తీసే నాయకత్వం అవసరమని తెలిపారు.ఆర్యభట్ట, భాస్కరాచార్య, వరాహమిహిర, శుశ్రుతుడు,కణాధుడు లాంటి ప్రాచీన శాస్త్రవేత్తలు ప్రపంచాని కి అవసరమైన ఎన్నో ఆవిష్కరణలు అందజేశారని తెలిపారు. ఆధునిక కాలంలో కూడా జగదీష్ చంద్రబోస్, అబ్దుల్ కలాం, నంబి నారాయణన్ లాంటి వారు మన వైజ్ఞానిక,శాస్త్ర, సాంకేతిక రంగాలను బలోపేతం చేశారని తెలిపారు.ప్రస్తుతం ప్రపంచం లోని 21 అగ్రశ్రేణి కంపెనీలకు సీఈవో లుగా భారతీయులే ఉన్నారని తెలిపారు. స్వదేశంలో మన మేధావులకు సరైన ప్రోత్సాహం లభించకపోవడంతో భారతీయుల మేధో సంపదను ఇతర దేశాలవారు ఉపయోగించుకుంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాల ను, ప్రకృతిని నిశితంగా పరిశీలించడం ద్వారా, కొత్త విషయాలను తెలుసు కోవాలనే జిజ్ఞాస ద్వారా మేధో సంపద వికసిస్తుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో కంప్యూటర్ విద్య తెలియని వారిని ఎన్ని డిగ్రీలు ఉన్నా నిరక్షరాస్యు లు గానే పరిగణిస్తారన్నారు.రోజు రోజుకు శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు కంప్యూటర్ విద్యను అభ్యసిం చాలని సూచించారు. వాల్మీకి ఆవాసం సేవా భారతి ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 35 రోజుల పాటు నిర్వహించే ఉచిత కంప్యూటర్ శిక్షణలో 125 మంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందను న్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాపారవేత్త కోటగిరి అరవింద్ హాజరుకాగా వాల్మీకి ఆవాసం అధ్యక్షులు జడిగే పురుషోత్తం, కార్యదర్శి నందెల్లి మదన్ మోహన్ రావు, కమిటీ సభ్యులు సంపూర్ణ చారి, కంప్యూటర్ శిక్షణ ఇన్చార్జ్ బెక్కం మల్లేశం బొమ్మెర సత్యనారాయణ, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం





**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, మే 05 :**

పట్టణంలోని శ్రీనివాస మల్టి స్పెషలిటి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాధభాయ్ అను మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఏ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ ఉండగా మెట్ పల్లి పట్టణంలోని బార్ అసోసియేషన్ లో విధులు నిర్వహిస్తున్న లికర్నాల గౌతమ్ విషయం తెలుసుకొని మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో 6వ సారి రక్తదానం చేసిన గౌతమ్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, వేణుగోపాల్ అడ్వొకేట్, బార్ అసోసియేషన్ సభ్యులు, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మే 05 :** మండలం బండలింగాపూర్ గ్రామానికి చెందిన మాసుల ప్రవీణ్ తండ్రి లక్ష్మణ్ ఇటీవల మృతిచెందగా సోమవారం వారి స్వగృహానికి వెల్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ పరామర్శలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆహ్వానం

**-మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి ప్రవేశ దరకాస్తు లు ప్రారంభం అయిన్నట్లు మౌడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇల్లెందుల ప్రభాకర్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతు ఈనెల 5 నుండి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వారికి అవకాశం ఉందని కళాశాలలో ఎంపిసి, బైపిసి, సిఇసి,ఎంఇసి గ్రుపులలో ఇంగ్లీషు మిడియం లో ప్రతి గ్రూపుకు 40 సీట్లు చొప్పున మొత్తం 160 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అలాగే అమ్మాయిలకి అవకాశాన్ని బట్టి హాస్టల్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు అయన తెలిపారు. అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్, స్కాలర్షిప్ వంటి ఇతర సౌకర్యాలు కూడా ఉన్నాయని అర్హులైన విద్యార్థులు దరకాస్తు చేసుకుని నాణ్యమైన ఉచిత విద్యను పొందలని,ఇంకా ఇతర సందేహాలకు నేరుగా కళాశాలలో సంప్రదించవచ్చునని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

## ప్రజావాణిపై పట్టింపు లేదు..

**-అధికారులందరూ గైరాజ్జరు**




**చురకలు విలేకరి, గొల్లపల్లి, మే 5 :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి మండల గైరాజ్జరు అయ్యారు. తమ సమస్యలను తెలిపేందుకు వచ్చిన మండల ప్రజలు అధికారులపై మండిపడ్డారు. ఉదయం 10:30 గంటల నుంచి 11:30 వరకు అధికారులు ఎవరూ రాలేదు. తహసీల్దార్ జిల్లా కేంద్రానికి వెళ్ళగా ఉన్న డిప్యూటీ తహసీల్దార్ పట్టింపు లేనట్టుగా వ్యవహరించారు. మండల స్థాయిలో 17 శాఖలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు విధిగా పాల్గొని వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలి. కానీ అధికారులు ఎవరూ లేకపోవడంతో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మండల ప్రజలు అధికారులపై మండిపడ్డారు. ప్రజావాణి కి గైరాజరైన అధికారులకు తహసీల్దార్ నోటీసులు జారీ చేయాల్సినప్పటికీ పట్టించుకోకపోవడంతో అధికారులు ప్రజావాణి పై మక్కువ చూపడం లేదు. జిల్లా కలెక్టర్ గైరాజ్జరు అయినా అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# నామ మాత్రంగా ప్రజావాణి...?

**-జగిత్యాల కలక్టరేట్‌లో తహశీల్దార్,హాజరు కాని పలుశాఖల అధికారులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (05) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజావాణిలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాసమస్యల పరిష్కారం జఠిలమ వుతున్నాయి. అదికారులు ఉంటరో లేదో అనే సందేహంతో మండల ప్రజలు ప్రజావాణి కార్యక్రమనికి రావటం లేదోననే సందేహంతో గత కోన్ని వారలనుండి ప్రజావాణి కార్యక్రమంలో మండల తహశీల్దార్ ప్రసాద్ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యలయంలో ప్రజావాణి కి హజరు కాగ ఇబ్రహింపట్నం మండలంలో మొక్కుబడిగా ప్రజావాణి కార్యక్రమం సాగుతోంది. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు ప్రజావాణికి హజరుకావాల్సి ఉండగా ఎంపిడివో సాంబరి చంద్రశేఖర్, ఎపియం శంకర్, విధ్యశాఖ నుండీ కంప్యూటర్ అపరేటర్ మాత్రమే హజరయ్యారు.మిగతా సంబదిత శాఖల అధికారులు కనబటం లేదు.గత కొన్ని వారాలుగా ఇదే తంతు సాగుతుందని ప్రజలు వాపోతున్నారు. ప్రతి వారం సంబంధిత శాఖల ఉన్న తాధికారులకు సమాచారం అందిస్తు న్నామని తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. ఎదిఏమైనా మండల ప్రజలు సమస్యల పరిష్కారానికి ఎంతో ఆశతో ప్రజావాణికి వచ్చి ఆర్జీలు పెట్టుకుంటే వారికి నిరాశే మిగులుతుంది. ఉన్నతాధికారులు స్పందించి అన్ని శాఖాలమండల స్థాయి అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## జువ్వాడి నరసింగరావును సన్మానించిన మెట్‌పల్లి ప్రింట్ మీడియా టియుడబ్ల్యూ జే ( ఐ జే యు )



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మే 05 :** పట్టణంలోని జువ్వాడి భవన్లో సోమవారం రోజున మెట్ పల్లి ప్రింట్ మీడియా టియుడబ్ల్యూజే (ఐజేయు) నూతనంగా ఎన్నికైనటువంటి అధ్యక్ష కార్యవర్గ సభ్యులను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నరసింగరావు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్ మాట్లాడుతూ విలేకరులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యవర్తిగా ఉంటూ ఒక వారధిగా ప్రజల యొక్క కష్టాలను సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ న్యాయం జరిగేలా ఆ సమస్యలను తీర్చే విధంగా వార్తలు రాయడం జరుగు తున్నది ఈ క్రమంలో కొన్ని వార్తలు కవర్ చేసే సమయంలో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న సందర్భాలు ఉన్నాయి అయినా భయపడకుండా నిర్భయంగా వార్తలు రాసి ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకురావడం వలనే ఎన్నో వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతున్నాయి దీని దృష్టిలో పెట్టుకొని మా విలేఖర్లలో చాలామంది నిరుపేదలు ఉన్నారు వారికి ప్రభుత్వం తరఫున ఇంటి స్థలాలు మరియు ఆరోగ్య పాలసీలు తీసుకువచ్చి మా విలేకరులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వడి నర్సింగరావు దృష్టికి తేవడం జరిగినది అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ కచ్చితంగా నా కోరుట్ల నియోజకవర్గంలో స్థలసేకరణ చేసి అర్హులైన విలేకరులందరికీ కచ్చితంగా ఇంటి స్థలాలు ఇప్పించే విధంగా ప్రభుత్వ దృష్టికి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి విలేకరుల సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తా అని హామీ ఇవ్వడం జరిగినది అలాగే కొందరు యూట్యూబర్లు తప్పుడు వార్తలను ప్రచారం చేసి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రయత్నిస్తున్న వారిని హెచ్చరిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి ఉపయోగపడే వార్తలు ప్రచారం చెయ్యాలి తెలంగాణ రాష్ట్రంలో మా ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి ప్రదాత మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకుపోయి ప్రజలకు న్యాయం జరిగేలా ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా రేషన్ కార్డులు ఇవ్వకుండా పేర్లు చేర్పించడం చేయకుండా గత ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులు పెట్టడం జరిగినది ఇప్పుడు మా ప్రభుత్వం అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇస్తూ కొత్తగా పేర్లు చేర్పించడం జరిగింది భారతదేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి రేషన్ కార్డు ఉన్న నిరుపేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రభుత్వం ఇవ్వడం జరుగుతున్నది అలాగే నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి పొందే విధంగా గొప్ప కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది ఇలా ఎన్నో అభివృద్ధి పనులను మా ప్రభుత్వం చేపట్టడం జరిగింది ప్రభుత్వం చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకుపోయే విధంగా ప్రతి ఒక్క పాత్రికేయుడు సహకరించాలని జువ్వడి నర్సింగరావు కోరడం జరిగినది అనంతరం మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా నూతన కార్యవర్గానికి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మెట్పల్ల ప్రింట్ మీడియా అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్,ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా కోశాధికారి ఎస్.కె మక్సుద్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి సమియోద్దీన్ కార్యవర్గ సభ్యులు బాశెట్టి హరీష్ మహమ్మద్ అఫ్రోజ్ పోనుగాని మహేందర్ ఆదిల్ పాషా ఎండి సోహెల్ ఎండి హైమద్, ముత్యాల రమేష్, సిద్ధికి హుస్సేన్, సిరికొండ విజయసాగర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం మెట్పల్లి సహకార సంఘం చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి మెట్పల్లి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్ జగిత్యాల జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి భూమేష్ బుర్ర మహేందర్ గౌడ్ బత్తుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత మహిళ తిరుమలను ప్రభుత్వం ఆదుకోవాలి

**-కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి హుజురాబాద్ 05 :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన వైద్యం చేయడంలో నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఉప్పల్ గ్రామానికి చెందిన తిరుమల అనే మహిళ ప్రసూతి కోసం ఆసుపత్రికి వెళ్లగా, ఆపరేషన్ సమయంలో కడుపులో కాటన్ ముక్క మర్చిపోవడం జరిగింది.ఇది పూర్తిగా డాక్టర్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు.బాధ్యత వహించిన వైద్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆసుపత్రుల అభివృద్ధికి భారీగా ఖర్చు చేసి, ప్రజలకు ఉపయోగపడేలా మార్పులు చేశామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల స్థితి దయనీయంగా మారిందని విమర్శించారు.రోగులకు సకాలంలో సరైన చికిత్స అందకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు "కేసీఆర్ కిట్"తో పాటు ఆడబిడ్డకు రూ.13,000 , మగబిడ్డకు రూ.12,000 అందించే వారని గుర్తు చేశారు.ప్రభుత్వ వాహనంలో మహిళలను ఇంటికి సురక్షితంగా చేర్చే విధానం బీఆర్ఎస్ పాలనలో మాత్రమే ఉందన్నారు.బాధిత మహిళ తిరుమలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## కల్యాణలక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మే (05) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం ఇబ్రహీంపట్నం మండలంలోని అయా గ్రామలకు చెందిన కళ్యణలక్ష్మి, ముఖ్యమంత్రి సహనిధి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్ధానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.రుపాయలు 34 లక్షల 3వేల 944 రుపాయలను లబ్ధిదారులు 34 మందికీ కల్యాణ లక్ష్మి చెక్కులు,సింఆర్ యఫ్ రుపాయలు 4 లక్షల 36వేల 12 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,విండో చైర్మన్ బద్దం గోఫీ,మాజీ వైస్ ఎంపిపి నోముల లక్ష్మరెడ్డి,నాయకులు ఎలాల దశరథ్ రెడ్డి, నేమురి సత్యనారాయణ, కంఠం రమేష్,సున్నం సత్యం,జెడి సుమన్, రెబ్బటి రాజేందర్ ,అసతి పెద్ద రాజం,ఎలేటీ చిన్న రెడ్డి,అలిశెట్టి మెహన్,సున్నం దశరథం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ రహదారిని నేషనల్ హైవేగా మార్చేందుకు కేంద్రం సిద్ధం

**-సిర్పూర్ కాగజ్ నగర్ బహిరంగ సభలో**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 5 :** హైదరాబాద్–కరీంనగర్ –మంచిర్యాల రాజీవ్ రహదారి నాగుపాములా అధ్వాన్నంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. క్వాలిటీ లేకుండా పనులు చేయడంవల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమైందన్నారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ హామీ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే ఆ రోడ్డుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయని, దీనిని ద్రుష్టిలో ఉంచుకుని సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ చూపాలని సూచించారు.ఈరోజు కొమరం భీం జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ లో రూ.6100 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన పలు రహదారులకు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీలు వంశీ, నగేశ్ పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రసంగించేందుకు వేదిక వద్దకు రాగానే సభకు హాజరైన వేలాది మంది ప్రజలు పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ భారత్ మాతాకీ జై అంటూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు తెలంగాణలో మరిన్ని రోడ్ల నిర్మాణాలను ప్రారంభించేందు కోసం ఈరోజు ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉంది. దాదాపు 6 వేల 100 కోట్ల రూపాయలతో 167 కి.మీ. మేర మొత్తం 26 ప్రాజెక్టుల పనులకు సంబంధించిన కార్యక్రమాలను జాతికి అంకితం చేయడంతోపాటు శంకుస్థాపన చేస్తుండటం సంతోషంగా ఉంది.ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఒకప్పుడు వెనుకబడిన జిల్లా. రోడ్లు, రహదారుల వ్యవస్థ ఘోరంగా ఉండేది. ఈరోజు ఉదయం నేను కరీంనగర్ నుండి ఇక్కడికి గంటన్నరలోపే వచ్చాను. తెలంగాణలో ఎక్కడికైనా సరే... పొద్దున్నే పోయి పని చూసుకుని మళ్లీ సాయంత్రానికి ఇంటికి రాగలుగుతున్నాం... దీనికి కారణమేంటి? ఒక్కసారి పదేళ్ల క్రితానికి, ఇప్పటికీ ఉన్న తేడాను గుర్తు చేసుకోండి. ఆదిలాబాద్ వెనుకబడిన ప్రాంతం కాదు. గత పాలకులు వెనుకబడేసిన జిల్లా. మోదీ ప్రభుత్వం వచ్చాక శరవేగంగా అభివ్రుద్ధి పనులు చేపడుతున్నారు.గత 10 ఏళ్లలో మన తెలంగాణ రాష్ట్రానికే జాతీయ రహదారుల(నేషనల్ హైవేస్) అభివ్రుద్ధి కోసం 1 లక్షా 25 వేల 485 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. తెలంగాణపట్ల మన మోదీగారికి, మన గడ్కరీ గారికి ఎంత ప్రేమ ఉందో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? మోదీగారు ప్రధాని కాకముందు అంటే 1947 నుండి 2014 వరకు (గత 67 ఏళ్లలో) 2500 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారులు మాత్రమే ఉండేవి. కానీ మోదీగారి హయాంలో గడ్కరీగారి పుణ్యమా అని పదేళ్లలో 5200 కిలోమీటర్లకు పెరిగాయి.

# ఆరోగ్యం బాగుకోసం నడక శ్రేయస్కరం

**- మెగా హెల్త్ క్యాంపులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (మంథని) మే 5 :** ప్రస్తుతం మానవ జీవన శైలిలో వస్తున్న మార్పులు, తగ్గుతున్న శారీరక శ్రమ, ఆహార అలవాట్లు అనేక రుగ్మతలకు దారి తీస్తున్నాయని, ప్రతీ రోజు కనీసం అరగంట నడక ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కారంమని వాకార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. సోమవారం వాకార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజల్లో ఆరోగ్యం పట్ల మరింత చైతన్యం పెరిగిందని, నడక, యోగా, వ్యాయామంపై అత్యధికులు ఆసక్తి చూపుతున్నారని క్రమం తప్పకుండా రోజూ నడిస్తే మధుమేహం వచ్చే అవకాశం తగ్గుతుందన్నారు.అలాగే మధుమేహ ఉన్నా సరే గ్లూకోజు అదుపులో ఉంటుందని, అధిక రక్తపోటు, గుండె, క్యాన్సర్ సమస్యలు తదితర ముప్పును తగ్గిస్తుందని, శరీర బరువును నియం త్రిస్తుందని, మానసిక ఒత్తిడి,నిద్రలేమిని అధిగమించవచ్చునని,జీవ క్రియలను మెరుగుపర్చుతుందని, మెదడుకు ఆక్సిజన్ సరఫరా పెరగడంతో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దీక్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు.ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ...వాకర్స్, జర్నలిస్టులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమరోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరి గంధం ఆంజనేయులు, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు,గెజిటెడ్ అధికారుల సంఘం సంస్కృతిక కార్యదర్శి రావుల తిరుమల్, సహాయ కార్యదర్శి తాటి సమయ్య గౌడ్, కోశాధికారి సిలివేరి సతీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కోమురోజు మారుతి బర్ల సంపత్, బాసాని సాగర్, రాజిరెడ్డి హరిష్,దాసరి రాజేశం, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు : 348

**-ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి**
**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 5 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు, వినతులు అందాయి. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయితో కలిసి కలెక్టర్ వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణి ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 348 దరఖాస్తులు స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### అకాల వర్షాలతో నష్టపోయిన

# మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-నేలరాలిన మామిడి తోటలను పరిశీలించిన బిఆర్ఎస్ నాయకుల బృందం**



**చురకలు విలేఖరి చిగురుమామిడి మే 05 :** అకాల వర్షాలకు మామిడి తోటల కాయలు నేలరాలి రైతంగం తీవ్రంగా నష్టపోయిందని, కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి తరలించాలని ,బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం, గునుకులపల్లె, గాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మామిడి తోటలను,తడిసిన వరి ధాన్యాన్ని,మొక్కజొన్న పంటలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించి బాధిత రైతులకు ధైర్యం చెప్పారు.పంట చేతికి వచ్చే సమయంలో మామిడి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారని కొత్త శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని అన్ని గ్రామాల్లో గాలివాన బీభత్సవం సృష్టించిందని దీంతో పలు గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు విరిగిపోయయని, ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు.ముదిమణిక్యం గ్రామంలో జక్కుల రవి,జక్కుల మహేష్ లకు చెందిన దాదాపు 10ఎకరాల మామిడి తోటలో కాయలు గాలివానకు పూర్తిగా నేలరాలాయి.గాగిరెడ్డిపల్లి గ్రామంలో మాజీఉపసర్పంచ్ అన్నాడి నరసింహారెడ్డికి చెందిన దాదాపు 150చెట్ల మామిడికాయలు పూర్తిగా నేలరాలారాలాయి.దేవనూరి సదానందం,అనిల్ కుమార్ ల మామిడి తోటలోని కాయలు గాలివానకు రాలిపోయాయి. గుణుకుల పల్లి గ్రామానికి చెందిన కరివేద కిషన్ రెడ్డి మూడు ఎకరాల తోట,కూన రామస్వామి,ఉప్పుల భూపతిరెడ్డిల తోటలోని కాయలు నేలమట్టమయ్యాయి .బాధిత రైతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మామిడి అంజయ్యలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి 50వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి తరలించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,తాజా మాజీ సర్పంచులు జక్కుల రవీందర్,సన్నీల్ల వెంకటేష్, మాజీఉపసర్పంచ్‌లు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, అన్నాడి నరసింహారెడ్డి, గ్రామ శాఖల అధ్యక్షులు బోయిని రమేష్, కల్వాల సంపత్ రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి,బండి అంజిరెడ్డి,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సైనికుడు వకులభరణం శ్రీధర్‌కి ఘన స్వాగతం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 05 :** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీకి చెందిన వకులభరణం శ్రీధర్ భారత ఆర్మీలో 26 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో పనిచేసి పదవి విరమణ చేసి స్వస్థలానికి వచ్చిన నేపథ్యంలో కాలనీవాసులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు ముందుగా టపాసులు పేల్చిశ్రీధర్ దంపతులకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించి , కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ దేశ సేవకు అంకితమై భారత సైన్యంలో 26 సంవత్సరాలుగా నాయక్, సుబేదార్ గా వివిధ రాష్ట్రాలలో జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఈశాన రాష్ట్రాలతో విధులు నిర్వహించినట్లు తెలిపారు. దేశ రక్షణ కోసం ఇన్నేళ్లుగా వివిధ హోదాల్లో ఆయా ప్రాంతాల్లో పనిచేయడం అదృష్టంగా, గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన, మాజీ ఆర్మీ సైనికుడిగా దేశ రక్షణ కోసం తన వంతు సేవ చేయడానికి ఎప్పుడు సిద్ధమేనని శ్రీధర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ ప్రజలు, మాజీ సైనికుడు శ్రీధర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 5 :** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు.రాజు పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్లలో తమ అభిమాన నాయకుడైన మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కేక్ కట్ చేసి శ్రీధర్ బాబు స్వయంగా తినిపించారు. అలాగే రాజుకు శాలువాతో మంత్రి శ్రీధర్ బాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మాజీ సర్పంచ్ వైనాల అనిత, కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల ఉపాధ్యక్షుడు బాద్రపు శంకర్, యువజన కాంగ్రెస్ నాయకుడు కామెర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి,కరీంనగర్, మే, 05 :** కాంగ్రెస్ నగర అధ్యక్షులు కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం సుభాష్ నగర్ లోని 22వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సిటీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దండి రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ.. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి ఇలాంటి జన్మదినం మరెన్నో జరుపుకోవాలని దండీ రవీందర్ ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ మన్నెంపెల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య,ఇరుకుల్ల యాదగిరి, కొంకటి రాజారామ్, ఏగ్గడి జగన్, పులి సుమన్,పలువురు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల గ్రౌండింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 5 :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వెటర్నరీ ఉప కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఇదివరకే మంజూరైన మౌలిక సదుపాయాల పనులకు సంబంధించి గ్రౌండింగ్ వర్క్ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమానంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అన్ని శాఖల హెచ్.ఓ.డిలు, ఎంపీడీవోలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రహరీ, టాయిలెట్స్, కిచెన్ షెడ్ వంటి మౌలిక అవసరాల నిర్మాణానికి పనులు మంజూరు చేశామని తెలిపారు. ఇంకా కొన్ని అభివృద్ధి పనులకు ఇప్పటికీ గ్రౌండింగ్ వర్క్ పూర్తి కాలేదని అన్నారు. సంబంధిత శాఖల హెచ్ ఓ డి లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవతో ఎంపీడీవో, ఆర్డీవోల సమన్వయంతో ఈ నెల 31లోగా గ్రౌండింగ్ వర్క్ పూర్తి చేయాలని ఆదేశించారు.రాజీవ్ యువ వికాస యోజన దరఖాస్తుల విచారణ ప్రక్రియ ముగిసిన వెంటనే దరఖాస్తుదారుల వివరాలు బ్యాంకులకు పంపించాలని సూచించారు. అర్హత ఉన్న లబ్ధిదారుల వివరాలను గుర్తించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి విచారణ అధికారులు పకడ్బందీగా విచారించాలని అన్నారు. అనర్హులకు మంజూరైనట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ నుండి పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు, గ్రామపంచాయతీ భవనాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు పరిపాలన అనుమతులు ఇచ్చామని తెలిపారు. స్థల కేటాయింపు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీరాజ్,గ్రామీణ నీటిపారుదల, మిషన్ భగీరథఅధికారులు నీటి సరఫరా వ్యవస్థ పై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.అవసరమైన చోట మరమ్మతులు చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ఇదివరకే గుర్తించామని,ఆ భవనాల్లోకి అంగన్వాడీ కేంద్రాలను, ఆరోగ్య ఉప కేంద్రాలను తరలించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి,డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డిటిడిఓ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# పాకిస్తాన్ జాతీయులను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోండి

**-కలెక్టర్‌తో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**
**-సీఎం, గవర్నర్లకు పోస్ట్, మెయిల్ ద్వారా వినతి పత్రాల సమర్పణ**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 5 :** భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయలను బహిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి సోమవారం రోజున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం సమర్పించారు.అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ కు పోస్ట్ , మెయిల్ ద్వారా వినతి పత్రాన్ని పంపించారు. బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, సీఎం, గవర్నర్ కి వినతి పత్రంలో విన్నవించిన ప్రధాన అంశాలు ఏమిటంటే... పాకిస్తాన్ మద్దతుతో ఆశ్రమం పొందిన ఉగ్రవాదులు 2025 ఏప్రిల్ 22న కాశ్మీర్లోని పహల్గామ్ ప్రాంతంలో క్రూరమైన దాడికి పాల్పడటంతో 26 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఈ దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని, ఐఎస్ఐ, పాకిస్తాన్, ఇంటలిజెన్స్ ఏజెన్సీ, అక్కడి సైన్యం ఆదేశాల మేరకు ఈ క్రూరమైన దాడి ప్రణాళిక బద్ధంగా జరిగిందనే సమాచారాన్ని తెలియజేశారు.ఈ హేయమైన చర్యతో దేశ ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం అవుతుందని, ఈ సంఘటన నేపథ్యంలో పాకిస్తాన్ చర్యలకు వ్యతిరేకంగా అనేక దేశాలు భారత్ కు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే శక్తులపై మునుపెన్నడు లేనివిధంగా కఠినమైన చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకొని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే సంస్థలు, దేశాల పై కఠిన వైఖరితో ఉన్నారని, ఆ దిశలో సంకల్పాన్ని నెరవేర్చేందుకు త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని పేర్కొన్నారు. ఈ విషాదకర ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సింధు నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడం , పాకిస్తాన్తో దౌత్య సంబంధాలను తగ్గించి పరిమితం చేయడం, పాకిస్తానీ పౌరులకు జారీ చేసిన వీసాలను రద్దు చేయడం, పరిమిత గడువులోగా వారిని దేశం నుండి బహిష్కరించడం వంటి అనేక చర్యలు తీసుకుందని వివరించారు. అలాగే ఏప్రిల్ 25వ తేదీన హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం, ఫారిన్ యాక్ట్ నిబంధనల అధికారాలను ఉపయోగించి, పాకిస్తానీ దీర్ఘకాలిక పౌరులకు వీసా సేవలను నిలిపివేయాలని నిర్ణయించారని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న చెల్లుబాటు అయ్యే పత్రాలు లేని, గడువు ముగిసిన వీసాలు కలిగి ఉన్న , వీసాలు సస్పెండ్ చేయబడిన పాకిస్తానీ జాతీయులు అందరినీ వెంటనే గుర్తించాలని కోరారు.ఈ మొత్తం విషయం జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన , తీవ్ర అంశమైనందున అలాంటి వ్యక్తుల వివరాలను జాబితా చేసి వెంటనే వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం గంగాడి కృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో జిల్లాలో ఉగ్రవాదుల కదలికల విషయాన్ని , జరిపిన పలు దాడుల అంశాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసి ప్రస్తావించారు. జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను ఆ దేశానికి వెళ్లాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో అలాంటి వారందరినీ గుర్తించి , తక్షణం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్టు చెప్పారు. ఇట్టి ప్రోగ్రాంలో మాజీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి , మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్,కటకం లోకేష్, వైద రామానుజం,బండ రమణారెడ్డి, లెక్కల వేణుగోపాల్,దండు కొమురయ్య, నాంపల్లి శ్రీనివాస్,సొల్లు అజయ్ వర్మ, ప్రవీణ్ , లడ్డు ముందడ, చిట్టిబాబు, పొన్నాల రాము, దేవి శెట్టి నవీన్, శ్రీకాంత్ లతోపాటు మహిళా నాయకురాలు మామిడి చైతన్య, బండారి గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# బండ లింగంపల్లిలో ముందస్తూ బడి బాట కార్యక్రమం



**చురుకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 05 :** ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ముందు వేసవిలో ముందస్తు బడిబాట నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి .బి రాజు , మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఎస్ ఎస్ సి లో ఉత్తమ ఫలితాలు , ప్రతినెలలో వారానికి ఒకసారి పాటల పోటీలు, ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహణ, గ్రంథాలయంలో పుస్తక పఠనం, కరాటే పోటీలలో శిక్షణ ఇస్తున్నామని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది. పాఠశాల ఉపాధ్యా యులు ఎస్ .తిరు పతి ,బి.రాజు,ఉపాధ్యాయులుఎం. ప్రవీణ్ కుమార్ , బి. బాలకిషన్ .కె రాజలింగం , జి. రాజేందర్ , మార్వాడి గంగరాజు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు

# భారత్‌లో ఆక్రమంగా ఉంటున్న పాకిస్తానీలను పాకిస్తాన్ పంపించండి

**-తాసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేసిన బిజెపి పార్టీ నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 05 :** అక్రమంగా భారత్ దేశంలో ఉంటున్న పాకిస్తానీలను వారి దేశం పాకిస్తాన్ దేశానికి పంపించాలని తాసిల్దార్ సుజాతకు వినతిపత్రాన్ని బిజెపి మండల అధ్యక్షులు రేపాక రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ శ్రేణులు సోమవారం అందజేశారు. ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ ఆఫీస్‌కు బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి,జిల్లా నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, పట్టణ అధ్యక్షులు నంది నరేష్ , బిజెపి సీనియర్ నాయకులు సల్ల సత్యం రెడ్డి, బుగ్గ ప్రదీప్ రెడ్డి, మాలోత్ సాయికిరణ్ నాయక్ ,గణేష్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.

# ముస్లింల విద్యాభివృద్ధికి బాటలు వేసిన మహోన్నతుడు మౌలాన

**-మౌలానా గులాం వస్తన్వి మరణం ముస్లిం సమాజానికి తీరని లోటు**
**-సంతాపం తెలిపిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, మే 05 :** ఇస్లామిక్ విద్య కోసం ముస్లింల విద్యాభివృద్ధికి బాటలు వేసిన ఈ తరం మహోన్నతుడు మౌలానా గులాం వస్తన్వి అని, ఆయన మరణం ముస్లిం సమాజానికి తీరని లోటు అని, మజ్లిస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మోహియోద్దీన్ ఒక ప్రకటన లో ఆదివారం అన్నారు. మహారాష్ట్రలో అక్కల్ కువ అనే పట్టణంలో ఇస్లామిక్ విద్యా వ్యాప్తి కోసం ఉక్కు సంకల్పంతో ఇస్లామిక్ మదర్సాను స్థాపించి ఇస్లామిక్ విద్య తో పాటుగా మెడికల్ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల వృత్తి విద్య కళాశాల బి.ఎడ్ కళాశాల బి.ఎడ్ కళాశాలలు స్థాపించి సుమారు 15 వేల మంది విద్యార్థులకు ఉచిత హాస్టల్ వసతితో కూడిన విద్యను అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలు ఈ భూమి ఆకాశాలు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చిరస్మరణీయంగా చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన సేవలను కొనియాడారు. ఇస్లామిక్ విద్యలో వెనుకబడిన మహారాష్ట్రలో మారుమూల ప్రాంతంలో విద్యా సంస్థలను నెలకొల్పి, ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని, వ్యయ ప్రయాసలకు ఓర్చి, వేలాదిమంది విద్యార్థులకు ఉచితంగా విద్యను నేర్పి ప్రపంచ శాంతి కోసం, ఇస్లామిక్ విద్యా వ్యాప్తి కోసం వేలాదిమంది ఆలిమే దీన్లను ముఫ్తిలను, హాఫీజే ఖురాన్లను, డాక్టర్లను, ఇంజనీర్లను, టీచర్లను అందించిన ఘనత మౌలానా గులాం వస్తన్వీకే దక్కుతుందన్నారు. మౌలానా గులాం వస్థన్వికి ఏకేశ్వరుడైన అల్లాహ్ స్వర్గలోకం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# టి జి ఆదర్శ పాఠశాలలో జూనియర్ ఇంటర్ ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ

**చురకలు,విలేఖరి, వెల్గటూర్, మే 5 :**తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఆన్‌లైన్లో దరఖాస్తుల సమర్పణ కోసం మే 05 నుండి 20 వరకు అందుబాటులో ఉంటుందని, ఎంపికైన విద్యార్థుల జాబితా మే 26న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని, సర్టిఫికె ట్ల ధృవీకరణ, ప్రవేశ ప్రక్రియ మే 27 నుండి 31 వరకు పూర్తి చేసి సీట్ల కేటాయింపు 10 వ తరగతి మెరిట్,రాష్ట్రప్రభుత్వరిజర్వేషన్ నిబంధనల ఆధారంగా జరుగు తుందని కుమ్మరిపల్లె మోడల్ స్కూల్, కాలేజ్ ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లు, ఉన్నత విద్య కోచింగ్, కెరీకాన్సిలింగ్, బాలిక లకు హాస్టల్ సౌకర్యం,అప్పరెల్, రిటైల్ వృత్తిపరమైన కోర్సులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్, పనిగంటలు మించి వివిధ సహ పాఠ్య కార్యకలాపాల్లో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# ప్రజా సేవతోనే... సమాజంలో గుర్తింపు..



**చురకలు విలేకరి, రాయికల్, మే 5 :** సుదీర్ఘ ఉద్యోగ బాధ్యతలో ప్రజలకు సేవ చేయడంతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు వాసరి రవి అన్నారు.రాయికల్ పట్టణానికి చెందిన ధ్యావనపల్లి రామచంద్రం గత 34 సంవత్సరాలుగా రాయికల్ పోలీస్ స్టేషన్‌లో హెూం గార్డ్‌గా విధులు నిర్వహించి ఇటీవల పదవి విరమణ కాగా మండల ప్రజలకు,పోలీస్ శాఖకు, పాత్రికేయులకు మధ్య సమన్వయ కర్తగా చేసిన సేవలను గుర్తించి రాయికల్ ప్రెస్ క్లబ్ కార్యాలయం లో ప్రెస్ క్లబ్ (జేఏసీ)సభ్యులు రామచంద్రంను సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు వాసరి రవి మాట్లాడుతూ హెూం గార్డ్ రామచంద్రం పోలీస్ శాఖలో నిస్వార్థంగా, నిబద్ధతతో పనిచేసి మండల ప్రజల మన్ననలు పొందారని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వార్థం వీడితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. సమాజ హితం కోరే రామచంద్రం రానున్న రోజుల్లో సైతం ప్రజాసేవకు అంకితం అవ్వాలని కోరారు.అనంతరం ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్ మాట్లాడుతూ రామచంద్రం వృత్తి పట్ల నిబద్ధతతో పని చేయడం వల్ల మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు.సీనియర్ పాత్రికేయులు ఎండి ముజాఫర్,రసూల్‌లు మాట్లాడుతూ రామచంద్రం ఏళ్ల తరబడి చాలీ చాలని వేతనంతో వృత్తి పట్ల క్రమశిక్షణతో,ప్రజల పట్ల,పాత్రికేయ రంగం పట్ల గౌరవంగా సంబంధాలు కొనసాగించడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు సాధించారన్నారు. అనంతరం రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ సభ్యులు హెూంగార్డు రామచంద్రం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్,నాగమల్ల శ్రీకర్, వాసం లింబాద్రి,ఎద్దండి ముత్యపు రాజు,సింగనీ శ్యాం సుందర్,గంగాదరి సురేష్,పాత్రికేయులు ఇమ్మడి విజయ్, వై.కిరణ్ రావు,మాణిక్యం గంగాధర్, మహేష్, రాజేష్,కళ్యాణ్,సంజీవ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోనిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ బి.ఎస్.లత ఆర్డిఓలతో కలిసి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 60 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు జివాకర్ రెడ్డి,శ్రీనివాస్ కలెక్టరేట్ ఏ.ఓ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 5 :**

ప్రతి రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో లావణ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మల్లాపూర్, మొగిలిపేట, ధాం రాజ్ పల్లి, సిరిపూర్ గ్రామాల్లో రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని డిజిటలైజేషన్ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని, ఇందులో వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్నటువంటి భూములకు నమోదు చేసుకోవాలని, రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యాజమాన్య వివరాలను ఆధార్ కార్డు తో అనుసందానం చేసి ఐడీ కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేసే పథకాలకు ఈ ఐడీ అనుసందానం చేయడం జరుగుతుందని ప్రతి రైతు పీఎం కిసాన్ లబ్దిదారులు వచ్చే విడత పోందాలంటే తప్పనిసరిగా ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. దీనికి గాను ఆధార్ కార్డు, పట్టాదారూ పాస్ బుక్,లింక్ చేయబడిని మొబైల్ ఫోన్‌తో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి వద్దకు గాని మీ సేవ వద్ద చేయించుకోవాలని ఏవో వివరించారు. ఈ కార్యక్రమం ఏఈవో గజనంద్, ఆయా గ్రామాల రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు
## భీంగల్ సీఐ,సోల్మేట్స్ ఫౌండేషన్ కోడిగుడ్లు,పాలు వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 5 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోటలో నిర్వహిస్తున్న సమ్మర్ హ్యాండ్ బాల్ శిక్షణ శిభిరంలో పాల్గొంటున్న 50 మంది క్రీడాకారులకు పౌష్టి కాహారం నిమిత్తం నెలరోజుల పాటు ఉదయం పూట కోడిగుడ్లను గుల్లకోట గ్రామవాసి భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పొన్నం సత్యనారాయణ అందిస్తుండగా, సోల్ మేట్స్ ఫౌండేషన్ సభ్యులు నెలకు సరిపడ శ్రేష్ఠమైన పాలు అందిస్తున్నట్లు సీనియర్ క్రీడా కారుడు కోచ్ జైనపురం సాయి కుమార్ తెలిపారు.ఈ శిక్షణ శిబిరాన్ని గ్రామం లోని యువకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం విజవంతం చేయడానికి తమవంతు సహకారం అందిస్తామని పొన్నం సత్యనారాయణ, దాసరి రాజేష్,గుండ తిరుపతి, రఫీక్, గర్వందులరమేష్,అనంతచారి, గుంటుకుల చిరంజీవి, గుంటుకుల నరేష్,గుండ దినేష్, హకీమ్, గొల్ల నరేష్, బిసగోని శ్రీనివాస్,జనగరి లక్ష్మణ్,జాగిరి మహేష్, మదప వినయ్, గుంటుకుల శ్రీకాంత్, బొంగోని వెంకటేశ్,పాలకుర్తి సుభాష్, అంజద్ ఖాన్,హఫీజ్,మదపఉదయ్, బిసగోని తిరుపతి, ఎం.డి నసీర్, ఏం.డి రషీద్ లుతెలిపారు. కార్యక్ర మంలో ముదుగంటి అనంతరెడ్డి ఫౌండేషన్ స్థాపకులు శ్రీ ముదిగంటి వెంకట రమణ రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**-జగిత్యాలలో ముస్లింల భారీ ర్యాలీ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆమోదించిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ జగిత్యాల ముస్లిం పర్సనల్ లా బోర్డు జెఎసి ఆధ్వర్యంలో సోమవారం ముస్లిం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని జామా మస్జిద్ నుండి తీన్ ఖని-టవర్ మీదు కొత్త బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరుతూ రాష్ట్రపతికి రాసిన లేఖను జిల్లా అదనపు కలెక్టర్ అందించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లింల హక్కులను హరించే విధంగా వర్ఫ్ సవరణ చట్టం 2025 తీసుకవచ్చిందని, రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆమోదించిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ నాయకులు, మత పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో భూకంపం

**-కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి**

**-జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రకంపనలు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** జగిత్యాల జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని కోరుట్ల, మెట్ పల్లి, రాయికల్, పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భూకంపం సంభవించింది. సాయంత్రం 6.50 నిమిషాల్లో భూమి కొన్ని సెకన్ల పాటు కంపించింది. దీంతో ప్రజలు ఆందోళన గురై ఇండ్ల నుండి బయటికి వచ్చారు. పెద్ద శబ్దంతో భూమీ కంపించగా కింద కూర్చున్న వ్యక్తులకు వైబ్రేషన్స్ రాగ భయాందోళనలకు గురయ్యారు.ఆందోళనకు గురై ఇండ్ల నుండి బయటకు ప్రజలు పరగులు తీశారు. భూకంపంతో పాటు ఏదో శబ్దం కూడా వినపడినట్టు స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## నీట్ విద్యార్థిని ఆత్మహత్య



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 5 :** జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ గ్రామానికి చెందిన జంగా పూజ (18)విద్యార్థి ని ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. రెండు సంవత్సరాల క్రితం నీట్ ప్రవేశ పరీక్షలో ర్యాంకు రాకపోవడంతో రెండవ సారి తాజాగా నీటి ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థిని పూజ, నీట్ ప్రవేశ పరీక్ష కీ లో ఫలితాలను చూసుకోవడంతో ర్యాంక్ రాకపోవడంతో మనస్థాపంతో విద్యార్థిని పూజ ఇంట్లోనే ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడింది.

## శ్రీలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి విరాళం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, మే 5 :** కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి కొడిమ్యాలకు చెందిన చెన్న వెంకటేశ్వర్-మంజుల కుమారుడు నిఖిల్, కూతురు నిఖితల కుటుంబం శాశ్వత చందా దారులుగారూ.25,116లను సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి విరాళం అందించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి అధ్యక్షులు అంకం రాజేశం, నిర్మాణ కమిటీ,భక్తులు, గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటా..

## -జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** సీనియర్ సిటీజేన్లకు అండగా ఉంటానని,వారి సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం అవగాహన అంశాల గోడ పోస్టర్లను, కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ సేవలను గుర్తించి గత కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాతో మాట్లాడి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఉన్న శిథిలావస్థకు చేరిన ఒక గదిని మంజూరు చేయించి నిధులు మంజూరు చేయించానన్నారు.జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్‌కు ప్రత్యేకముగా ప్రభుత్వ శాఖ ఏర్పాటు చేయించాలని, తల్లిదండ్రులు,వృద్ధుల సంరక్షణ చట్టంలో 2019 లో కేంద్రం చేసిన సవరణలను పార్లమెంట్ లో ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పై ఒత్తిడి తేవాలని తదితర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి, నాయకులు దిండిగాల విఠల్,వెల్మల ప్రభాకర్ రావు, ఎం.డి.యాకూబ్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ,మాజీ కౌన్సిలర్లు పంబాల రాం కుమార్ క్యాదాసు నవీన్,కూసరి అనిల్ కుమార్,బద్దం జగన్ పాల్గొన్నారు.

# జడ్జి ప్రియదర్శిని ఆకస్మిక మృతి తీరనిలోటు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మే 5 :** తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి గిరిజా ప్రియదర్శిని ఆకస్మిక మృతి పట్ల సోమవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తాను మంథని జూనియర్ సివిల్ జడ్జిగా పనిచేసినప్పుడు, కరీంనగర్ ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జిగా ఉన్న ప్రియదర్శిని అందించిన సహ కారం, ప్రోత్సాహం మరువలేనిదన్నారు. ఆమె ఆకస్మిక మృతి జీర్ణం చేసుకోలేకపోతున్నామని, ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపం వ్యక్తం చేసారు. మెట్ పల్లి సబ్ కోర్టు ఏర్పాటులో కూడా ఆమె పాత్ర అమోఘం అని, మేడం చొరవ చూపకుంటే ఇప్పటికీ మెట్ పల్లి సబ్ కోర్టు ఏర్పాటు అయ్యుండేది కాదని మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం శంకర్ రెడ్డి గుర్తు చేసారు. ఆమె చేసిన సేవల గూర్చి సీనియర్ న్యాయవాదులు రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, వెంకట నర్సయ్య,వెంకటస్వామిలు వివరించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, గజేల్లి రామ్ దాస్, పడిగేలా శ్రీనివాస్, యుద్ధవీర్, బర్ల లక్ష్మణ్, సోమ భూమేశ్వర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## -ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో రెవెన్యూ సదస్సుకు విప్ లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. పైలెట్ ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మణ్ కుమార్ కోరారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా అధికారులు సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ భూ భారతి చట్టంపై రైతులు అవగాహన కల్పించారు.రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ,హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు.అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు పెండింగ్లో ఉన్న భూ సంబంధిత సమస్యలకు సంబంధించిన అర్జీలను కాకుండా రేపు కూడా అధికారులకు అందించవచ్చని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు ప్రజలు వినియోగించుకొని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ మాజీద్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్,నాయకులు బాధినేని రాజేందర్,సత్యనారాయణ రావు, నర్సాగౌడ్, శంకర్,మద్దేల నారాయణ, గడ్డం నారాయణ, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గౌతమ్ మోడల్ విద్యార్థులకు అభినందనలు

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 5 :** రాష్ట్ర పదోతరగతి ఫలితాల్లో శత శాతం శాతం గౌతమ్ మోడల్ స్కూల్ స్కూల్ 26 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 100.00 శాతం ఉత్తీర్ణత సాధించారు. అల్మాస్ 574 , జుబీయ 571 , ఎం . రాహుల్ 571 , చరిత 570 , రోహిత్ 567, బాలాజీ 560, శశికాంత్ 557 , ఆఫ్యాన్ 554, జోఫీయ 533, సఫ్వూరా జోఫీషా 549, 16 విద్యార్థులు 500 పైగా మార్కులతో సాధించారు , స్కూల్ యాజమాన్యం డైరెక్టర్ మరియు ప్రిన్సిపాల్ మరియు తల్లిదండ్రులు విద్యార్థులకు అభినందించారు , 100 శాతం ఫలితాలు రావడంలో కృషి చేసిన స్కూల్ యాజమాన్యం , ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నృసింహుని నవరాత్రులు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 5 :** ధర్మపురి శ్రీ లక్ష్మీనర్సింహస్వామి వారి దేవస్థానంలో శ్రీ నృసింహనవరాత్రోత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం 3వ రోజు ఉదయం పురుషసూక్త, శ్రీసూక్త, కల్పోక్త, న్యాసకపూర్వక షోడశ ఉపచార పూజ, సహస్రనామార్చన, పంచోపనిషత్తులతో మరియు రుద్రాభిషేకము సామవేదపారాయణంతో అభిషేక పూజలు మరియు వాస్తు, యోగిని, క్షేత్రపాలక, నవగ్రహ, సర్వతోభద్ర మండల స్థాపిత దేవతా పూజలు, సహస్ర వరుణ కలశ స్థాపన పూజలు మరియు స్థాపిత దేవత హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, ఆలయ అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తలు ఎదులపురం మహేందర్, వెంకటేష్, బొల్లారపు పోచయ్య, గుడ్ల రవీందర్, పవన్ కుమార్, మల్లేష్,నేదునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, ఎస్.గణేష్, ఎస్.తిరుపతి, వి.సౌజన్యనరేందర్, దేవస్థాన వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ప్రవీణ్ కుమార్ శర్మ, ఉపప్రధాన అర్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సిహెచ్ రమణయ్య, అర్చకులు నంబి నర్సింహమూర్తి, నేరేళ్ళ సంతోష్ కుమార్, వొద్దిపర్తి కళ్యాణ్, సముద్రాల వంశీ, చక్రపాణి కిరణ్, అభిషేక పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ సంపత్ కుమార్, బొజ్జ రాజగోపాల్ శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శన



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే5:** మెట్టుపల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో రైతులలో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు. తప్పతాలు పేరుతో కోతలు విధించి రైతులకు నష్టం చేసిందని రాష్ట్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంఎలాంటి కోతలు లేకుండా దాన్యం కొనుగోలు చేసి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కొమిరెడ్డి తిరుపతి, గాజ రాజిరెడ్డి, డబ్బా రాజేష్, జీవన్ రెడ్డి, సురేష్, జెట్టి లక్ష్మణ్, సురకంటి సంజీవరెడ్డి, నూతల పెదరాజరెడ్డి,చిన్న రాజరెడ్డి కాటిపల్లి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

# ధర్మారంలో పలు అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన



## -రాజారాంపల్లి వద్ద మంత్రి సీతక్కకు ఘన స్వాగతం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 5 :** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం, ఎండపెల్లి మండలాల్లో సోమవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి సీతక్కపలు అభివృ ద్ధి పనులకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్, పెద్ద పల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ధర్మారం మండల కేంద్రంలో మల్లన్నగుట్టవద్దఅభివృద్ధిపనులకు,ధర్మారంతెనుగువాడ నుండి ఎండప ల్లిఎక్స్ రోడ్డు వరకు సిఆర్ఆర్ నిధు లు 3.20 లక్షలతో మంజూరైన బిటి రోడ్డు నిర్మాణానికి, ఖిలావనపర్తి లో 1.20 లక్షలతో పోచమ్మ ఒర్రె వద్ద నిర్మించనున్న సిడి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎండపల్లి మండలం రాజారాంపల్లి వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి తోపాటు,ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూ ర్, ధర్మారం,ఎండపల్లి మండలాల ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకు లు ,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

